# టెలిఫోనులో అత్తయ్య

బొమ్మకంటి
ఆండాళ్ తాయారం

ఈ ఏడుకూడా ప్రతి ఏడూ లాగానే శ్రావణ మంగళ వారాలు వస్తున్నాయి గదా అని మా నాన్నగారు వెళ్ళి, మా అత్తయ్యను, పిల్లలను తీసుకువచ్చారు. అప్పటికి అత్తయ్య వచ్చి, ఏడాది దాటిపోయిందేమో అత్తయ్య కూతురు రుక్మిణినీ, కొడుకు కిష్టిగాడినీ చూసేసరికి నాకెంతో సంతోషంవేసింది. ఆ రోజుల్లా చాలా సరదాగా ఆడుకున్నాం. "బాగా చదువుతున్నావుటే నానీ?" అంటూ నాదగ్గరకొచ్చి, అత్తయ్య పెద్ద బిస్కట్లపొట్లాం నాకిచ్చింది. నేను మా చెల్లాయిలకు, తమ్ముళ్లకు, రుక్మిణికీ, కిష్టిగాడికీ బిస్కట్లు సమానంగా పంచాను. రెండు నేను తిని, మిగిలిన సగంపొట్లాం దాయమని అమ్మకిచ్చాను.

ఈ ఏడు అత్తయ్య వచ్చేసరికి మాఇట్లో కొత్తమార్పు ఒకటిజరిగింది. మాఇంట్లో టెలిఫోను పెట్టించుకొన్నాము. మా అత్తయ్య ఎప్పుడూ టెలిఫోను చూడనే లేదు. అందువలన ఆమెకు ఉండుండి బెల్లుమోగడం, మేమెవరన్నాపోయి జవాబు చెబుతుండటము విచిత్రంగా ఉండేది. అత్తయ్య "మీరు చిన్నపిల్లల దగ్గర నుంచి నదురూ బెదురూ లేకుండా ఎలా మాట్లాడగలుగు తున్నారన్నా?" అంటూ ఆశ్చర్యపోయేది. "భయమేమిటత్తయ్యా మాట్లాడాలనుకుంటే నువ్వుకూడా మాట్లాడచ్చు." అనే దాన్ని నేను. అయినా "ఏమిటో నమ్మా! చిత్రాలు!" అంటూ గిరుకతిరిగి వెళ్ళిపోయేది.

ఆరోజు మానాన్నగారు ఆఫీసుకు వెళుతూ నన్ను పిలిచి, "నానీ! నువ్వు మధ్యాహ్నం మాఆఫీసుకు ఫోనుచేసి, అత్తయ్యను ఫోనులో మాట్లాడించవే ఒకసారి" అన్నారు. ఆప్రకారమే నేను నంబరు తిప్పి, రిసీవర్ అత్తయ్య చేతికిచ్చాను.

అత్తయ్య రిసీవర్ పట్టుకొని, "అన్నయ్యా! నేనూ" అంది.

"...అహాఁ" అంది.

కొంచెం ఆగి మళ్ళీ వచ్చేటప్పుడు పువ్వులు తీసుకురారా అన్నయ్యా! నానీకి పువ్వులజడ

---

ఈ కథకి అర్థం ఏమన్నావుందా? వాడికి చివరికి ఒంటె దొరికిందో లేదో చెప్పకుండా కథేమిటండీ?"

"అంతే మరి."

ఆ కథలో అర్థం ఏమీలేదని నాకుకూడా అనిపించింది. అయినా ఆ ముక్క పైకి అనకుండా వూరుకున్నాను. ఎందుకంటే, తను చెప్పినకథలో చచ్చుగా వున్న భాగాన్ని పట్టుకుని జిమ్ దెబ్బతీశాడని టామ్ కంగారెత్తి ఏంచేయడానికీ తోచక కొట్టుకుంటున్నాడు. అలాంటి స్థితిలో నేనుకూడా జోక్యంచేసుకుంటే మరీ చిత్తైపోతాడని దయతలిచి వూరుకున్నాను. అయితే టామ్ ఉన్నవాణ్ణి ఊరుకోనివ్వక నన్నే అడిగాడు:

"హాక్! నీ వుద్దేశమేమిటి? కథ ఎలా ఉంది?"

ఇక చెప్పక తప్పలేదు. జిమ్‌కు అనిపించినట్లే నాకూ అనిపించిందనీ, కథ ఒక కొసకు రాకుండా మధ్యలో ఆగిపోతే వినేవాడికి చాలా ఇబ్బందిగా వుంటుందనీ, అసలు అటువంటి కథ చెప్పమని ఎవడడిగాడనీ కొంచెం ఘాటుగానే సమాధానమిచ్చాను.

టామ్ తలవంచుకున్నాడు. కోపం తెచ్చుకోడానికి బదులు విచారంగా మాత్రమే కనబడ్డాడు. చివరికిలా అన్నాడు:

"కథలో ఆ మనిషి చెప్పినట్టుగా కళ్లను కొందరు సరిగా ఉపయోగించుకోగలరు. కొందరు ఉపయోగించుకోలేరు. ఒంటెనేకాదు. ఈ దారివెంబడి తుపాను వచ్చిపోయినా మీరు చూడలేరు."

దీని అర్థం నాకేమీ బోధపడలేదు. అతడు వివరించనూలేదు. అతడప్పుడప్పుడు మాట్లాడే అర్థంలేని విషయాల్లో ఒకటని అనుకుని వూరుకున్నాను. టామ్‌కు అలా మాట్లాడడం అలవాటే. వాగ్వాదంలో జయించలేకపోయినప్పుడు ఏమీ తోచక అతడలాంటివే ఏవో అంటూవుంటాడు. అతని కథలో లోటు కనిపెట్టి సూటిగా పోటు పొడిచాము. దాంతో అతడూ చిత్తైపోయాడు, పాపం! (ఇంకాఉంది)

# ★ టెలిఫోనులో అత్తయ్య ★

వేస్తాను" అంది. నాన్నగారు సరే అన్నారుట. అంతటితో రిసీవర్ పెట్టేసింది.

5 గంటలకు మామూలుగా నాన్నగారు ఇంటికి వచ్చారు. అయితే మా అత్తయ్య చెప్పినట్లు పువ్వులు మాత్రం తీసుకు రాలేదు. మా రుక్మిణివెళ్లి, "మామయ్యా! అమ్మ పూలు తీసుకు రమ్మందిగా! ఏవీ? అమ్మనీతో ఫోనులో చెప్పలేదూ?" అంది. "నాకుఎవరూ ఫోనుచెయ్యలేదే" అన్నారు నాన్నగారు.

మారుక్మిణి నవ్వులాటల కన్నదనుకొని నన్నుపిలిచి, ఏమేనాసి! అత్తయ్యచేత ఫోను చేయించమంటే చేయించలేదేం?" అన్నారు.

నేను తెల్లపోతూ "అదేమిటి నాన్నగారూ? అత్తయ్యతో ఫోనులో మాట్లాడింది మీరు కాదూ?" అన్నాను.

ఇంతలో అత్తయ్యవచ్చి, "ఏరా అన్నయ్యా! ముక్త సరిగా సరి,సరి, అని పూరుకున్నావూ?" అంది!

అలా అంటూంటే మా నాన్నగారాశ్చర్య పోతూ "నిజంగానే అత్తయ్య మాట్లాడిందా?" అన్నారు. అలాఅనే సరికి అత్తయ్య మరీ ఆశ్చర్య పోయి, "అదేమిటన్నయ్యా! నేను పూలుతీసుకు రారా అన్నయ్యా అంటే సరి అని కూడా 'అంటివే?" అన్నది మామూలుగా దీర్ఘాలు తీస్తూ.

"నాసీ! అసలు సంగతేమిటమ్మా?" అని నాన్నగారు నన్నడిగారు. నేను జరిగిన సంగతంతా చెప్పాను. నాన్నగారు నవ్వుతూ అన్నారు. "ఎవరోప్యూన్ ఫోను తీసివుంటాడమ్మా! వాడికి తెలుగు రాదు. ఫలానివారు కావాలని చెప్పకుండా అత్తయ్య తెలుగులో ఏదో చెపితే వాడికర్థంకాక 'సరి' అని వుంటాడు. అర్థంకాకపోయినా సరి సరని అంటం వాడి కలవాటు." అంటూ నాన్నగారు అంతా వివరించి చెప్పేటప్పటికి మాకు పొట్టచెక్కలయ్యేటట్టు నవ్వొచ్చింది. మా అత్తయ్య బుగ్గలునొక్కుకుంటూ ముఖం చిన్నపుచ్చుకొని, "అదేమిటిరా అన్నయ్యా! అయితే నువ్వుగదూ మాట్లాడింది?" అంది ఆశ్చర్యంతో. ఆరోజంతా మేము అత్తయ్య చుట్టూ చేరి తెగ అల్లరి చేశాం.

మా నాన్నగారు మరునాడు మూడుగంటలకు ఆయనే వీలుచేసుకొని, ఇంటికి ఫోనుచేశారు. నేను ముందు మాట్లాడితే నాతో "అత్తయ్యనువచ్చి, మాట్లాడమనవే నాసీ!" అన్నారు. నేనుఅత్తయ్యను పిలిచి, రిసీర్ ఆమె చేతికిచ్చాను. ముందర మామయ్య దగ్గరనుంచి పుత్తరంవచ్చిందని అవీ చెప్పేసి, అత్తయ్య హడావుడిగా నాన్నగారవునో కాదోనని "ఎవరు మాట్లాడుతున్నది?" అంది.

నాన్నగారు నవ్వుతూ "నేనేలే" అని ధైర్యం చెప్పారు. తను కూడ నవ్వుతూ అత్తయ్య "నిన్నటిలాగ ఇవాళకూడా ఎవరైనా ప్యూన్ మాట్లాడుతూన్నాడేమో అనుకున్నా లేరా అన్నయ్యా!" అంటూ భయంభయంగా ఇంకా పూర్తిగా మాట్లాడకుండానే రిసీవర్ కిందపెట్టేసింది. మేమంతా అత్తయ్య చుట్టూ చేరి, మళ్ళీబాగా అల్లరి చేశాం.

ఆరోజునుంచి మా ఇంట్లో ఎవరు అవకతవకగా వ్యవహరించినా "అత్తయ్య ఫోన్‌లో మాట్లాడినట్లు" అంటూండటం మామూలైపోయింది. ★

---

తండ్రి తనకొడుక్కి లోకజ్ఞానం నేర్చుకొనే వయస్సు వచ్చిందని గ్రహించాడు. ఒకరోజున ఇంట్లోవున్న ట్రంకు పెట్టెలన్నింటిని ఒకదాని మీదొకటిపేర్చాడు. కొడుకునిపిల్చి పైట్రంకుపెట్టెమీద కెక్కించాడు. తండ్రి నేలమీద నించున్నాడు "అక్కణ్ణించి దూకు" అని చెప్పాడు తండ్రి.

"భయమేస్తుంది, నాన్నా" అన్నాడు కొడుకు. తండ్రి చేతులు చాచి "నేను పట్టుకుంటానుగా" అన్నాడు. కొడుకు పైనుంచి ఉరికాడు. తండ్రి రెండడుగులు వెనక్కి వేశాడు. దభీమని నేలమీద పడ్డాడు కొడుకు. వాణ్ణి లేవదీసి తండ్రి అన్నాడు "లోకంలో ఎవణ్ణీ నమ్మకు. ఇది నీ మొదటి పాఠం"